# ఆడపిల్ల

–ఆకునూరి మురళీకృష్ణ

మధ్యాహ్నం... సమయం ఒంటిగంటయింది.

పొద్దుటనుంచీ ఎండలో తిరిగి తిరిగి, నల్లగా మాడిపోయిన ముఖంతో చెమటలు కక్కుకుంటూ ఇంటికి చేరుకున్నాడు అచ్యుతరామయ్య.

చేతిసంచీ పక్కన పడేసి ఉస్సురంటూ ముందు గదిలోనే పడక్కుర్చీలో కూలబడ్డాడు

"వెళ్ళిన పనేమయ్యిందండీ?" ఆత్రుతగా అడిగింది అనసూయ భర్తకి గ్లాసుతో మంచినీళ్ళిస్తూ.

"లాభంలేదు అనసూయా... పొలం అమ్మకుండా మనం అమ్మాయి పెళ్ళి చెయ్యలేం" బాధగా అన్నాడు అచ్యుతరామయ్య. "అవకాశం వున్నచోటల్లా అడిగి చూసేను, ప్రయోజనం లేకపోయింది"

"అలాగంటే ఎలాగండీ... వున్న ఆ కాస్త పొలాన్నీ పెద్దదాని పెళ్ళికోసమే అమ్మేస్తే ఇంక చిన్నదాని పెళ్ళీ వాడి చదువు సంగతీ ఏమిటీ?... ఇంట్లో జరగాల్సిన మిగతా కార్యాల మాటేమిటీ?" ఆందోళన ధ్వనించిందామె కంఠంలో.

అచ్యుతరామయ్య గవర్నమెంటాఫీసులో ఒక సాధారణ గుమాస్తా. పై రాబడిలేని సీటు... ఇరవైయేళ్ళ నుంచీ చాకిరీ చేస్తున్నా గానుగెద్దులా వున్నచోటే వున్నట్లుంది పరిస్థితి.

ఎదుగూ బొదుగూ లేని జీవితం!

ఆడపిల్లల పెళ్ళి చెయ్యాలని ముందు చూపుతో కష్టపడి పొదుపు చేసుకున్న సొమ్ము... ఇపుడు – కనీసం పెళ్ళి ఖర్చులకి కూడా సరిపోయేలా లేదు!

పోనీ ఎక్కడైనా అప్పుచేసి కట్నం ఇచ్చుకుందామా అంటే... ఆ ఆశ కూడా ఎడారిలో ఎండమావే అని తేలిపోయింది...

అన్నీ కుదిరిన సంబంధం... ఇలా కట్నం దగ్గిర వొదిలేస్కోవాల్సి రావడం ఇద్దరికీ బాధగానే వుంది. ఇలా ఎన్ని సంబంధాలని వొదిలేసుకుంటారు?

"చెప్పండి... ఏం చేద్దామంటారిపుడూ" అడిగింది అనసూయ.

"ఇంక చేసేదేముందీ... అన్ని మాటలూ అయ్యాక ఇపుడు వెనక్కి తగ్గడం మనకే మంచిది కాదు. ముందు పొలం బేరం పెట్టి దీని పెళ్ళి చేద్దాం. తర్వాత విషయాలు తర్వాత చూసుకోవచ్చు. అన్నిటికీ ఆ భగవంతుడే వున్నాడు" సగటు మధ్యతరగతి తండ్రిలా అన్నాడు అచ్యుతరామయ్య.

"నాన్నా..." మెల్లిగా వినిపించిన పిలుపుకి ఇద్దరూ తలతిప్పి చూసేరు.

పెద్దకూతురు నీరజ... గుమ్మానానుకుని నిలబడి గడప మీద గోరుతో గిరుతూ... ఏదో చెప్పాలనుకుంటోందని అర్థమయ్యింది వాళ్ళకి.

ఏమిటన్నట్లు చూసేరు

"నేనీ పెళ్ళి చేసుకోను నాన్నా..." చెప్పింది నీరజ నెమ్మదిగా.

"నా పెళ్ళి గురించి పొలాన్నమ్మేయడం నాకిష్టంలేదు... పొలాన్నమ్మేస్తే ప్రతీయేడూ వచ్చే ఆ కాస్త పైరాబడి కూడా వుండదు మీకు... ఇంక తమ్ముడి చదువెలా గడుస్తుంది? సుధ పెళ్ళికి డబ్బెక్కడ్నుంచి తెస్తారు?... అందుకే... మిమ్మల్నందర్నీ ఇబ్బందులపాలుచేసి నాకీ పెళ్ళి చేసుకోవాలని లేదు" చిన్నపిల్లలా అంది.

"నీరజా..." బాధగా అన్నాడు అచ్యుతరామయ్య.

"అవును నాన్నా. నేను ఉద్యోగం చేస్తాను. కొన్నాళ్ళు మీకు సాయంగా వుంటాను. ఆడపిల్లనైనా ఎపుడూ మీరు నన్ను అలా చూడలేదు... గారాబంగా పెంచేరు, చదువుకున్నంతవరకూ చదువు చెప్పించేరు. చెప్పండి నాన్నా... నేనే మొగపిల్లాడినైతే మీకీ సాయం చేసేదాన్ని కాదా?"

కూతురి అభిమానానికి కరిగిపోయారిద్దరూ. తమ పరిస్థితికి దుఃఖం ముంచుకొచ్చింది.

"అది నువ్వనుకుంటున్నంత సులభం కాదమ్మా... నువ్వు చెప్పిన ఆదర్శాలని ఆచరణలో పెట్టాలంటే కాలం ఇంకో నాలుగు దశాబ్దాలు ముందుకు జరగాలి. ఇపుడు నువ్వు వుంటానన్నా నిన్ను లోకం వుండనివ్వదు మా దగ్గిర...

నువ్వింక ఈ విషయాల్ని గురించి అనవసరంగా ఆలోచించి మనసు పాడుచేసుకోకు. మంచి సంబంధం... బుద్ధిమంతుడైన కుర్రాడు... నా మాట విని ఈ పెళ్ళికి ఒప్పుకో. మిగతా విషయాలు నేను చూసుకుంటాను. నేను నమ్ముకున్న దేవుడు నాకెపుడూ అన్యాయం చెయ్యడు..." కూతురి తల నిమురుతూ ప్రేమగా అన్నాడు అచ్యుతరామయ్య.

"అవునే... మా కోసం నువ్వు నీ బంగారు భవిష్యత్‌ని పాడుచేసుకుంటాననడం భావ్యంకాదు..

ఆడపిల్లల్ని కన్నాక పెళ్ళి చెయ్యాల్సిన బాధ్యత మాకుంటుంది. నువ్వింకేం ఆలోచించకుండా ఈ పెళ్ళి చేసుకో" నచ్చజెప్పింది అనసూయ.

నీరజ పెళ్ళి వైభవంగా జరిగిపోయింది. అనుకున్నట్లుగానే పొలం అమ్మి కట్నం డబ్బు మగపెళ్ళి వారికందజేసాడు అచ్యుతరామయ్య.

నీరజ భర్త శ్రీరావ్ హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తాడు. భర్తతో హైదరాబాద్‌లో కాపురం పెట్టింది నీరజ. కొత్త కాపురానికి కావల్సిన హంగులన్నీ శక్తిమేరకి సమకూర్చేడు అచ్యుతరామయ్య.

ఇపుడు నీరజకి ఇద్దరు పిల్లలు... నీరజ కూడా అక్కడే ఉద్యోగంలో చేరింది.

పండుగలకి కూతురూ అల్లుడూ పుట్టింటికి రావడమూ, పురుళ్ళూ, బారసాలలూ... సారెలూ.. అనుకోకుండా ఏదో ఒక ఖర్చు కెరటంలా వచ్చి తాకుతూనే వుంది అచ్యుతరామయ్యని.

అయినా భరిస్తూ రెండో కూతురికి సంబంధాలు చూడటం మొదలుపెట్టేం

ఆరోజు...



ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. వాకిట్లో ఒంగొని ముగ్గేస్తున్న సుధ గుమ్మంలో రిక్షా ఆగిన శబ్దం విని తలెత్తి చూసింది.

రిక్షాలోంచి దిగుతున్న వ్యక్తుల్ని చూస్తూనే చేతిలో ముగ్గుచిప్పనలాగే వదిలేసి పరిగెట్టింది రిక్షా వెంపు "అక్కా" అంటూ.

రిక్షాలోంచి దిగిన పిల్లలిద్దరూ 'పిన్నీ' అంటూ మట్టేసేరు సుధని. పిల్లలిద్దర్నీ చెరో చేత్తోనూ పట్టుకుని లోపలికి పరిగెట్టింది సుధ.

ఈ హడావిడికి గుమ్మంలోకొచ్చిన ఇంట్లో వాళ్ళ ముఖాలు ఆనందంతో విచ్చుకున్నాయి.

"ఉత్తరం ముందుగా రాస్తే స్టేషన్‌కి వచ్చేవాడ్ని కదమ్మా" అన్నాడు అచ్యుతరామయ్య.

"అదేవిటే ఒక్కదానివే వచ్చేవ్? అల్లుడుగారేరీ?" అనడిగింది అనసూయ.

"ముందుగా రావడానికి ఆయనకి సెలవు లేదంటే పిల్లలు గోల పెడ్తున్నారని నేనొక్కదాన్నే బయల్దేరేను. ఆయన పండుగ రోజున వస్తానన్నారు'' చెప్పింది నీరజ.

"అదేం కాదమ్మా... ముందరొస్తే ఈ నాలుగు రోజులూ బావగార్ని సినిమాలూ, షికార్లూ అంటూ మేమెక్కడ అరేస్తామోనని ఇదే రావద్దనంటుంది" అక్కని ఏడిపిస్తూ అంది సుధ.

"అక్కా... బావగారెంత బెట్టుచేసినా ఈ ఒక్క పండక్కే... వచ్చే పండక్కి చిన్న బావగారొ

స్తారు తెల్సా!'' అన్నాడు బుజ్జి.

''నిజమా'' అంటూ చూసింది నీరజ చెల్లెలి వంక.

సుధ సిగ్గుపడిపోయింది.

''సరేగానీ దాన్నలాగే నిలబెట్టి మాట్లాడేస్తారా ఏమిటీ? ప్రయాణం చేసొచ్చింది కాస్త ముఖం కడుక్కుని కాఫీ తాగనివ్వండి... తర్వాత బోలెడు కబుర్లు చెప్పుకోవచ్చు'' అన్నాడు అచ్యుతరామయ్య.

అందరూ లోపలికి నడిచేరు.

నీరజ రావడంతో సంక్రాంతి పండుగ నాలుగు రోజులు ముందే వచ్చేసినట్లుంది ఆ ఇంట్లో.

''అమ్మా... ఇందాకా బుజ్జి అన్నది...'' కాఫీ తాగుతూ అడిగింది నీరజ తల్లిని.

''నిజమేనే... నిన్ననే వాళ్ళ దగ్గిర్నుండి కబురొచ్చింది. ముహూర్తాలు పెట్టుకోవడానికి రమ్మని'' చెప్పింది అనసూయ, ఆనందంగా.

''కుర్రాడు బ్యాంకులో పనిచేస్తున్నాడు. ఒక్కడే కొడుకు... ఆడపిల్లలకి పెళ్ళి చేసేసారట – మంచి సంబంధం కదా అని ఇంక కట్నాల దగ్గిర పేచీ పెట్టకుండా ఒప్పేసుకున్నారు మీ నాన్న''

''అయితే మన సుధారాణి పెళ్ళికూతురు కాబోతోందన్నమాట'' నవ్వింది.

''అవునే... ఈ పెళ్ళి కూడా చేసేస్తే నాకూ మీ నాన్నకీ ఇంక బెంగ వుండదు. అందుకే ఇల్లు అమ్మేద్దాం అనుకుంటున్నాం. ఊరి చివర్న హౌసింగ్ బోర్డు వాళ్ళ కాలనీలో చవగ్గా దొరుకుతున్నాయంట... దాంట్లో ఒక ఇల్లు తీసుకుందామంటున్నారు మీ నాన్న... ఖర్చులన్నీ పోనూ ఆ మాత్రం డబ్బెలాగూ మిగులుతుంది...

అది కూడా అత్తారింటికెళ్ళిపోతే మాకింత ఇల్లు కూడా దండుగే'' చెబుతూ పోతోంది అనసూయ.

మౌనంగా వింటోంది నీరజ. వింటూ... ఏదో ఆలోచిస్తోంది.

''నాన్నా.. నీతో ఒక విషయం మాట్లాడాలి'' మధ్యాహ్నం అంది నీరజ, భోజనాలయ్యాక.

''ఏమిటమ్మా''

''అదే... మీ అల్లుడుగారు నీకు 'స్కూటర్' విషయం గుర్తు చెయ్యమన్నారు'' తమలపాకులకి సున్నం రాస్తూ నెమ్మదిగా చెప్పింది. ఈసారి పండక్కి పండగ కానుకగా స్కూటర్ అడుగుతున్నాడని అంతకుముందు ఒక ఉత్తరంలో రాసిందామె

''మా సంగతి నీకు తెలీనిదేముందే... నీ పెళ్ళి చేసి ఇపుడిపుడే తేరుకుంటుండగా అనుకోకుండా దానికి సంబంధం కుదిరింది. ఎలాగో కష్టపడి ఆ బాధ్యత కూడా తీర్చుకుని మా తనువులు వెళ్ళిపోవడానికో నాలుగు గదుల కొంప చూసుకోవాలని తాపత్రయపడ్తూ కాళ్ళూ చేతులూ ఆడకుండా మేముంటే, ఇపుడు అర్థాంతరంగా స్కూటర్ కావాలంటే మేమెక్కడ్నుంచి తేగలమే'' తండ్రీ కూతుర్ల మాటలు విని అపుడే వంటింట్లోంచి బయటికొచ్చిన అనసూయ అంది.

''నేనూ అదే అన్నాను... ఆయన విన్పించుకుంటే కదా? స్కూటర్ ఇస్తానంటేనే ఈసారి పండక్కి వెళ్ళేది అంటూ పట్టుపట్టేరు... చివరికి నేనే దెబ్బలాడి వచ్చేసేను'' చెప్పింది నీరజ.

''అడుగుతాడమ్మా... అతగాడికేం బాధ? ఇచ్చేవాళ్ళుముండగా... ఆడపిల్లని కన్నందుకు మేమే అనుభవించాలి'' నిట్టూరుస్తూ అంది అనసూయ.

''నాన్నా... ఆయన కూడా సరదా కోసమో తన స్వార్థం కోసమో అడగలేదు. సిటీబస్సుల్లో పిల్లల్తో తిరగడం చాలా అవస్థగా వుంటోంది... పిల్లల్ని స్కూల్ దగ్గిర దింపి, ఆఫీసుకి బస్సుల్లో పడిపోయేసరికి రోజూ ఆలస్యమే అవుతోంది. ఇద్దరికీ ఆఫీసర్లచేత చీవాట్లు తప్పడంలేదు. స్కూటర్ వుంటే సౌకర్యంగా వుంటుందని... రాయమన్నారు'' చెప్పింది నీరజ, కూతురి సమస్యేమిటో... అర్థమయ్యింది అచ్యుతరామయ్యకి.



## ఫ్రెండ్

''మళ్ళీ అబార్షనా?''

''ఔను డాక్టర్, అతనింకా బాయ్‌ఫ్రెండే కదా!''

—బొండా శ్రీనివాసరావు
(అద్దంపల్లి)

అనసూయ ఆశ్చర్యంగా చూసింది నీరజ వంక –-ఒకప్పుడు పెళ్ళి చేసుకోకుండా ఉద్యోగంచేస్తూ తన దగ్గిరే వుండిపోతానన్న కూతురేనా? ఇదీ...

''ఇల్లు ఎలాగూ అమ్మేస్తున్నాం కదా... ఈ పండక్కి స్కూటర్ కొనివ్వడం నాకు పెద్ద కష్టమేం కాదులేమ్మా. నువ్వేం దిగులుపడకు. అల్లుడుగార్ని మాత్రం పండక్కి తప్పకుండా రమ్మని టెలిగ్రాం ఇవ్వు'' అంటున్న తండ్రి వంక కృతజ్ఞతగా చూసింది నీరజ.

* * *


సంక్రాంతి పండుగ ముందురోజు దిగేడు శ్రీరావ్ హైదరాబాద్ నించి.

''నీరజా... మీ చెల్లెలికి పెళ్ళి కుదిరిందట కదా! అసలే మీ వాళ్ళు ఖర్చుల్లో వున్నారు. ఇపుడు మనం స్కూటర్ అడగడం బాగోదేమో ఆలోచించు'' మొహమాటంగా అన్నాడతను ఆ రోజు రాత్రి.

''మీ మొహమాటం మండినట్లే వుంది. నేను నాన్నని అడగటం, ఆయన శాంక్షన్ చేయటం అన్నీ జరిగిపోయాయి. మీ సంగతి నాకు తెల్సు కనుకనే నాల్రోజులు సెలవు పెట్టి ముందే వచ్చేను...''

''అది కాదు నీరజా... మనం అక్కడ స్కూటర్ మీద జల్సాగా తిరుగుతుంటే పాపం ఇక్కడ మీ నాన్న వడ్డీలు కట్టుకోవడం...'' అంటున్న భర్తని తుంచేస్తూ.

''మీకేం మీరు బానే చెప్తారు కబుర్లు. స్కూటర్ లేకపోతే అక్కడ ఇబ్బంది పడేది నేనూ






## మిస్టరీ

అందాల రాణి శ్రీదేవి కలల సౌధం ఇంకా నిర్మాణంలోనే వుంది. బాంబేలో ఆమె హోటల్స్‌లోనే వుండక తప్పట్లేదు. అదేం ఖర్మమో– ఆమె తప్పేం లేకపోయినా, ఆమె బస చేసిన ప్రతి హోటల్‌లోనూ మర్డరో, మరణమో జరిగి– పాపం ఆమె కాళ్లకి చుట్టుకుంటోంది.

ఏవిటో మిస్టరీ!

—అనుముకొండ





పేరు

"మీరు కొత్తగా నాస్తిక కేంద్రా
న్ని ప్రారంభించారట గదా. దానికి
ఏం పేరు పెట్టారోయ్ ?"

"శ్రీ వేంకటేశ్వర నాస్తిక
కేంద్రం"

"ఆ..."

— పద్మశ్రీ (నాగారం)

నా పిల్లలూ కదా! అయినా ఇపుడు కాకపోతే ఇంకెపుడు అడుగుతాం... రేపు సుధ పెళ్ళయి చిన్నల్లుడు వస్తే ఇంక ఈ పెద్దల్లుడుగారి పని సున్నాయే కదా" నవ్వుతూ అంది

ఇంకా ఏదో మాట్లాడాలనుకుంటున్న భర్త నోటిని చేత్తో మూసేసి ఇంకేం మాట్లాడనివ్వలేదు నీరజ.

* * *

"ఏవండీ... సుధ ఏమంటోందా విన్నారా?"

"ఏవంటోందీ" అడిగాడు అచ్యుతరామయ్య.

"మన తాహతుకి తగిన సంబంధం అని చేసుకున్న బావే ఇంతలా గొంతెమ్మ కోరికలు కోరుతుంటే, రేపు తాహతుకి మించిన వాడు... తన మొగుడింకేం కోరతాడో అని భయపడుతోందండీ. అసలే మనం చితికిపోయున్నాం — రేపింకేం ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని అది ఈ సంబంధం చేస్కోనంటోంది... అయినా నా పెళ్ళికేం తొందరా ఇపుడు చదువుకుంటానంటోంది" చెప్పింది అనసూయ.

"అది అలాటుందే కానీ చదువుతున్న కొద్దీ దాని చదువుకి పైన చదివిన వాడ్ని మొగుడిగా తేగలమా మనం? పైగా ఆడపిల్ల వయసు పెరిగినకొద్దీ కట్నం రేటు రెట్టింపుగా పెరుగుతుంది..."

"కానీ... అది..." అనసూయ చెప్పబోయింది.

"ఆడపిల్ల కదే.. అది అలాగే అంటుంది. ఏ ఇంట్లో వుంటే ఆ ఇంటి బాగు గురించే ఆలోచిస్తుంది. పెళ్ళయితే చూడు... వచ్చే యేడిపాటికి 'నాన్నా ఆయన పండక్కి కలర్ టీవీ కావాలంటున్నారు. అది తేకపోతే మా అత్తగారు ఇంట్లోకి రానివ్వనంది... అయినా ఆయనడిగింది కూడా నా సుఖం గురించే కదా... ఎలాగైనా కలర్ టీవీ కొనిపెట్టి నా కాపురం నిలబెట్టు నాన్నా" అంటుంది' అని, అచ్యుతరామయ్య నవ్వేడు... ఆ నవ్వు వెనుక దాగని విషాదం!

అనుకోకుండా తలుపుచాటు నుంచి ఆ మాటలు విన్న నీరజ తప్పుచేసిన దానిలా సిగ్గుపడి తలదించుకుంది. *



# కార్టూన్స్ వేయడం ఎలా?

## 57

### *సత్యమూర్తి సలహాలు

ఇప్పుడు ఇదే పద్ధతిలో కార్టూన్స్, వాష్ డ్రాయింగ్స్లో వేయవచ్చు. ముందు ఈ కార్టూన్ని ఇండియన్ ఇంక్ తో వేయండి.





ఇండియన్ ఇంక్ బాగా ఆరేకా BLACK COLOURని తీసుకుని కొంచెం నీళ్ళలో కలిపి LIGHT GRAY COLOUR వచ్చేలా చేసి, ఆ లైట్ గ్రే కలర్ని అవసరమైన భాగాలకి వేయండి. కలర్ బాగా ఆరనివ్వండి.

* బి.వి. సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్
11-4-661, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004.